***RELEASED FROM***
***CPI(M) State Office***
H.No. 27-28-12, Yamalavari Street,
Governor Pet, Vijayawada -2
PH 0866 - 2577202, Fax : 0866-2577203.
E-mail: cpimap@gmail.com

# వామపక్ష పార్టీలు

**ప్రచురణార్థం/ ప్రసారార్థం:** **విజయవాడ,**
**తేది : 26 జనవరి, 2021.**

## "ఉపా" కేసుల్ని నిరసించిన వారిపై పెట్టిన కేసులు తక్షణం ఎత్తివేయాలి

'ఉపా' చట్ట క్రింద రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో పెట్టిన కేసులను ఎత్తివేయాలని కోరుతూ పశ్చిమ గోదావరి జిల్లా నిడదవోలు, దేవరాపల్లి తదితర ప్రాంతాల్లో నిరసన తెలిపిన వారిపై కేసులు పెట్టడాన్ని వామపక్షాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి. ఆ కేసులను తక్షణమే ఉపసంహరించాలని డిమాండ్ చేస్తున్నాయి.

రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా పౌరుల భావ ప్రకటన స్వేచ్ఛ, రాజకీయ స్వేచ్ఛను హరిస్తు బీజేపీ మోడీ, షా ప్రభుత్వం అప్రజాస్వామిక ఉపా చట్టాన్ని తీసుకు వచ్చింది. ఈ చట్టం కింద దేశ పౌరుల ప్రాథమిక హక్కులను కాలరాస్తూ వందలాదిమందిని నిర్బంధిస్తోంది. ప్రజా సంఘాల నేతలు, మేధావులు, కవులు, రచయితలు, న్యాయవాదులు, విద్యార్థులు,ప్రొఫెసర్లు, మహిళలు, ఆదివాసీల పైన ఉపా కేసుల్ని బనాయించి సంవత్సరాల తరబడి జైళ్ళల్లో నిర్బంధించటం జరిగింది.

రాష్ట్రంలో వైఎస్సార్‌సిపి ప్రభుత్వం ఇటీవల ఉపా చట్టం ప్రయోగిస్తున్నది. ఇది ప్రజా సమస్యలపై పోరాడే ప్రజా సంఘాల నేతల్ని అణిచి వేసే నిరంకుశ విధానంలో భాగమిది.

ఈ ప్రమాదకర ఉపా చట్టాన్ని రద్దు చెయ్యాలని, ఈ నిర్బంధ చట్టం కింద అరెస్ట్ చేసిన వారిని విడుదల చెయ్యాలని హక్కుల, న్యాయవాద ప్రజా సంఘాలతో ఏర్పడిన ఉపా రద్దు పోరాట కమిటీ శాంతియుతంగా రాష్ట్ర వ్యాప్తంగా ఒక ప్రచారోద్యమం చేపట్టింది. అందులో భాగంగా కరపత్రాల పంపిణీ ద్వారా నిరసన వ్యక్తం చేస్తుండగా పశ్చిమగోదావరి జిల్లా కొవ్వూరు డివిజన్ లో నిడదవోలు, కొవ్వూరు, దేవరపల్లి వంటి వివిధ చోట్ల పోలీసులు అక్రమంగా కేసులు నమోదు చేశారు. సిపిఐ(యం), ఐఎఫ్‌టియు, కెవిన్‌పిఎస్, పికెయస్, పిడిఎస్‌యు, దళిత మహాసభ వంటి ప్రజా సంఘాలకు చెందిన 22 మందిపై కేసులు నమోదు చేయబడ్డాయి. ప్రజాస్వామ్యయుతంగా, శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్నవారిపై కేసులు బనాయించడం గర్హనీయం.

ఈ కేసులు తక్షణం ఎత్తి వేయాలని 10 వామపక్షాలు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి.

(కె.రామకృష్ణ)
సిపిఐ

(పెనుమల్లి మధు)
సిపిఐ(యం)

(వై.సాంబశివరావు)
సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ

(జాస్తి కిషోర్‌బాబు)
సిపిఐ(యంఎల్)

(కాటం నాగభూషణం)
యంసిపిఐ(యు)

(బి.బంగార్‌రావ్)
సిపిఐ(యంఎల్) లిబరేషన్

(చిట్టిపాటి వెంకటేశ్వర్లు)
సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ

(బి.ఎస్. అమర్‌నాథ్)
యస్‌యుసిఐ(సి)

(పి.వి.సుందరరామరాజు)
ఫార్వర్డ్‌బ్లాక్

(జానకి రాములు)
రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ